



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 68 | శనివారం 25 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 68 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 25 SATURDAY OCTOBER 2025 PAGES : 8 Rs :2-00


### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు..

## నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

- కర్నూలు బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- మృతుల కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశాలు
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచన
- రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలకు నిర్ణయం
- నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ యాజమాన్యాలకు హెచ్చరిక
- ప్రమాదానికి గురైన బస్సుపై పూర్తి నివేదిక కోరిన ముఖ్యమంత్రి



అమరావతి: కర్నూలు సమీపంలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన శుక్రవారం ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, తక్షణమే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వెంటనే గుర్తించి, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లోనూ బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్రావెల్స్ యాజమాన్యాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రమాదానికి గురైన బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది: మంత్రి లోకేశ్




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ), సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎందుకు ఎంచుకోవాలో వివరించారు.

**పెట్టుబడులకు మూడు ప్రధాన కారణాలు**

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. "మొదటిది, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం ఉంది. భారీ ప్రాజెక్టులను ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా మెండుగా ఉంది. రెండో కారణం, మేం ఒక స్టార్టప్ స్టేట్ మాదిరిగా దృఢ సంకల్పంతో పనిచేస్తాం. ఒకసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తిచేయడమే మా లక్ష్యం. మూడోది, మాది జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూనే, రాష్ట్రానికి మేలు చేకూర్చేలా జాతీయ విధానాలను ప్రభావితం చేస్తాం" అని వివరించారు.

**గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ ఉదాహరణలు**

గూగుల్ ప్రాజెక్టు కోసం తాము పడిన శ్రమను లోకేశ్ గుర్తుచేశారు. "గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారి కార్యాలయానికి వెళ్లి ఏపీని ఎందుకు ఎంచుకోవాలో వివరించాను. వారు కోరిన విధానపరమైన మార్పుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లతో మాట్లాడి మార్పులు చేయించాం" అని తెలిపారు. కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయిన ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చామని, నవంబర్‌లో దీనికి శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు.

**16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు**

గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. ఆటోమోటివ్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ సహా 15 రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకుంటాం" అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆయన ఆహ్వానించారు.

## మహిళలకు మరో ఆకర్షణీయమైన హామీ ఇచ్చిన తేజస్వి యాదవ్



న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకున్న వేళ, మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఓటర్లపై హామీల వర్షం కురిపిస్తున్నారు. మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని, తాము అధికారంలోకి వస్తే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌ను కేవలం రూ.500కే అందిస్తామని సంచలన ప్రకటన చేశారు. దీంతో పాటు వృద్ధాప్య పెన్షన్‌ను నెలకు రూ.1,500కు పెంచుతామని హామీ ఇచ్చారు. సిమ్రీ భక్తియార్‌పూర్‌లో ఈరోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో తేజస్వి యాదవ్ మాట్లాడారు. తమ ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటుందని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ 'జంగల్ రాజ్' అంటూ చేసిన ఆరోపణలకు తేజస్వి గట్టిగా బదులిచ్చారు. "నితీశ్ కుమార్ ప్రభుత్వంలో 55 కుంభకోణాలు జరిగాయని గతంలో స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. మరి వాటిపై ఏం చర్యలు తీసుకున్నారు?" అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం బీహార్‌లోని అవినీతిపరులైన నేతలను కాపాడుతోందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే నేరాల రేటు అధికంగా ఉందని ధ్వజమెత్తారు. "నేను అర్ధ సత్యాలు, అబద్ధాలు చెప్పను. నేను చేసేదే చెబుతానని మీ అందరికీ తెలుసు. ఇండియా కూటమి ఎన్నికల్లో గెలిస్తే, తేజస్వి యాదవ్ ప్రజల ముఖ్యమంత్రి అవుతారు. బీహార్‌లో అవినీతి రహిత, సురక్షితమైన ప్రభుత్వాన్ని అందిస్తాను" అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే తేజస్వి యాదవ్ ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, జీవికా దీదీలను పర్మినెంట్ చేసి నెలకు రూ.30,000 జీతం ఇస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవలే ఆయన్ను మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించడంతో, కూటమిలో ఐక్యత

### కొలికపూడి వ్యవహారంపై చంద్రబాబు అసహనం..

## పల్లా అపాయింట్‌మెంట్ కోరిన కొలికపూడి!




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీలో చెలరేగిన వివాదం కొత్త మలుపు తీసుకుంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య నడుస్తున్న మాటల యుద్ధంపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసినప్పటికీ, ఈ వ్యవహారం సద్దుమణగడం లేదు. తాజాగా కొలికపూడి శ్రీనివాసరావు.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అపాయింటమెంట్ కోరడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎంపీ కేశినేని చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యే కొలికపూడి సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు చేయడంతో ఈ వివాదం ప్రారంభమైంది. విషయం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన దుబాయ్ నుంచే పల్లా శ్రీనివా సరావుకు ఫోన్ చేసి, వివాదంలో ఉన్న నేతలతో మాట్లాడాల్సిన అవసరం లేదని, ఎవరినీ పార్టీ కార్యాలయానికి పిలవవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్య మంత్రి ఇంత సీరియస్‌గా ఉన్న తరుణంలో, ఆయనే స్వయంగా జోక్యం చేసుకోవద్దని చెప్పిన తర్వాత ఎమ్మెల్యే కొలికపూడి.. పల్లా అపాయింట్‌మెంట్ కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈరోజు పల్లా శ్రీనివాస రావుతో కొలికపూడి భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సమావేశంలో, తాను ఎంపీ కేశినేనిపై ఎందుకు పోస్టులు పెట్టాల్సి వచ్చిందో వివరణ ఇచ్చేందుకు ఆయన సిద్ధ మైనట్లు తెలుస్తోంది. అధిష్ఠానం ఆదేశాలను మీరినట్లు కనిపించినా, తన వాదనను వినిపించాలనే ఉద్దేశంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, ముఖ్యమంత్రి వద్దన్న తర్వాత కూడా ఈ భేటీ జరగనుండటంతో ఈ వివాదం ఇకపై ఎటువైపు దారి తీస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మృతదేహాలకు ప్రమాదస్థలి వద్దే డీఎన్ఏ, పోస్టుమార్టం టెస్టులు



అమరావతి: కర్నూలు సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో సుమారు 20 మంది ప్రయాణికులు సజీవ దహనమ య్యారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతుండగా, మృతదేహాల ను వెలికితీశారు. అయితే, మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో, ఘటనా స్థలంలోనే వైద్య బృందాలు పోస్టుమార్టంతో పాటు డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలను సేకరిస్తున్నాయి. డీఎన్ఏ రిపోర్టులు వచ్చిన తర్వాత, వాటి ఆధారంగా మృతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు బంధువులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ ప్రమాదంలో గాయపడిన వారి గురించి కూడా సూపరింటెండెంట్ వివరాలు తెలిపారు. మొత్తం 12 మందికి ఆసుపత్రిలో వైద్యం అందించగా, స్వల్ప గాయాలైన 8 మందికి ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. వీరిలో ఒకరికి తల, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని, మిగిలిన ముగ్గురి పరిస్థితి మెరుగ్గానే ఉందని ఆయన వివరించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

### మొత్తం 19 మంది చనిపోయారు...

## బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నాం: హోంమంత్రి అనిత



- కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం.. 19 మంది మృతి
- దుర్ఘటనపై 16 బృందాలతో లోతైన దర్యాప్తునకు ఆదేశం
- ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల గుర్తింపు ప్రక్రియ

అమరావతి: కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ భయంకర ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ప్రమాదంపై లోతైన దర్యాప్తు కోసం 16 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. శుక్రవారం కర్నూలులోని వ్యాస్ ఆడిటోరియంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ప్రమాద వివరాలను వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సులో నలుగురు చిన్నారులు, 39 మంది పెద్దలు ఉన్నారని హోం మంత్రి తెలిపారు. 19 మంది చనిపోయారని వెల్లడించారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఆరుగురు చొప్పున, కర్ణాటక, తమిళనాడు నుంచి ఇద్దరు చొప్పున, బీహార్, ఒడిశా నుంచి ఒక్కొక్కరు ఉన్నారని ఆమె వివరించారు. మరో మృతదేహాన్ని ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. ప్రమాదంలో గాయపడిన తొమ్మిది మందికి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

**డీఎన్ఏ పరీక్షలతో మృతదేహాల గుర్తింపు**

ప్రమాద తీవ్రతకు మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని హోం మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. శాంపిల్స్ సేకరించి, కుటుంబ సభ్యుల డీఎన్ఏతో సరిపోల్చిన తర్వాతే మృతదేహాలను వారికి అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టవచ్చని, బాధితుల కుటుంబాలు సహకరించాలని కోరారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు :** ఈ దారుణ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దర్యాప్తును ముమ్మరం చేశామని మంత్రి అనిత తెలిపారు. బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం ఆధారంగా కొన్ని కీలక అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను నిగ్గు తేల్చేందుకు 16 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. దర్యాప్తు నివేదిక వీలైనంత త్వరగా ప్రభుత్వానికి అందుతుందని పేర్కొన్నారు.

**బాధితులకు ప్రభుత్వ అండ**

అనంతరం, రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తక్షణ సహాయక చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదంలో మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయి.

# జల సంధి సమస్యపై చట్ట ప్రకారం నిబంధన అనుసరించి న్యాయం జరిగేలా చూస్తాం... కలెక్టర్ వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం(బాపట్ల) అక్టోబర్ 24 : మత్స్యకారులకు మేలు జరిగేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. చీరాల మండలం ఈపురుపాలెం రొంపేరు జల సంధి వివాదంపై ఏర్పాటైన కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జల సంధి సమస్యపై చట్ట ప్రకారం, నిబంధన అనుసరించి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. సి ఆర్ జెడ్ ఉల్లంఘనపై పరిశీలిస్తామన్నారు. జల సంధి భూమికి సంబంధించిన దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి విచారణ నివేదిక ఆధారంగా పరిష్కరిస్తామన్నారు. సర్వేయర్లు క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తదుపరి, రెవెన్యూ అధికారులు ప్రాథమిక నివేదిక అందించారన్నారు. జల వనరులు, మైన్స్ అధికారులు, రెవెన్యూ అధికారుల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి పారదర్శకంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. జల సంధి వివాదంపై బుర్లా వెంకట్రావు కోర్టుకు వెళ్లడంతో సదరు వ్యక్తి వాదనను ఒకసారి పరిశీలించాలని న్యాయస్థానం సూచించిందన్నారు. ఈ నేపథ్యంలో సదరు వ్యక్తి వాదనను విచారించాల్సి ఉందన్నారు. రాళ్లను తొలగించడం, డ్రెజింగ్ వర్క్ చేస్తాం, వెంకట్రావు వ్యక్తి వద్ద ఉన్న డికెటి పట్టా విచారించేలా జిల్లా సంయుక్త కలెక్టర్ ను విచారణ అధికారిగా నియమిస్తామన్నారు. సునితమైన ఈ అంశాన్ని త్వరగా పరిష్కరిస్తామన్నారు. మత్స్యకారుల్లో ఖాళీగా ఉన్న యువతకు వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. మంజూరైన ఫిషింగ్ జెట్టి త్వరలో నిర్మించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులకు అన్ని విషయాలలో సహకరిస్తామని, ప్రభుత్వానికి మీరు సహకరించాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. చట్టాలకు లోబడి మెలగాలన్నారు. అధికారులకు సహకరిస్తే మేలు జరిగేలా చూస్తామన్నారు. అనుమతి లేకుండా రాస్తారోకోలు చేయడం, నిరసనలతో ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని సూచించారు. ప్రజలకు మేలు చేయడానికే ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారనే విషయం గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, చీరాల, బాపట్ల ఆర్డీవోలు చంద్రశేఖర్, గ్లోరియా, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, జల వనరుల శాఖ ఈఇ మురళి కృష్ణ, పోలీస్ అధికారులు, కమిటీలోని మత్స్యకార నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

- జిల్లాలో ఎన్ని ఎకరాల పంట నష్టం జరిగిందన్న వివరాలు సేకరించాలి
- నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు నియోజకవర్గంలో పర్యటించాలి
- చెరువులు,త్రాగునీటి ట్యాంకుల వద్ద ఎలాంటి పిచ్చి మొక్కలు ఉండకూడదు
- పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే తొలగించాలి





రాయల్ జర్నలిజం(బాపట్ల) అక్టోబర్ 24 : ఈ నెల 27 నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా వర్షాల కారణంగా దెబ్బతిన్న చెరువులు,రోడ్లు, వాగులు వంకలు వంటి అంశాలపై డిఆర్ఓ, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులందరు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు,గత నాలుగు రోజులుగా జిల్లా కురుస్తున్న వర్షాలకు రోడ్లు చెరువులు వాగులు వంకలు దెబ్బతిన్న వాటిని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి,జలవనరుల శాఖ అధికారులు పరిశీలించి సమన్వయంతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లో కురుస్తున్న వర్షాలకు కొన్ని చోట్ల రోడ్లు,చెరువు కట్టలు కట్ అయ్యే అవకాశం ఉందని ముందుగానే గుర్తించి అక్కడ సిబ్బందిని నియమించాలని,రోడ్లు కట్ అయిన ప్రాంతంలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి ఉండడంతో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని,లోతట్టు ప్రాంతాలలో ఉన్న నీటిని వెంటనే తొలిగించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లు,ఆర్డీఓలు, మండలాల యం పి డి ఓ లను ఆదేశించారు.మండల వ్యవసాయ అధికారులు వారి పరిధిలో ఉన్న రైతులతో మాట్లాడి పొలాల్లో నిలిచి ఉన్న నీటిని తొలిగించే ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో ఎన్ని ఎకరాల లో వివిధ రకాల పంటలు పెట్టారు ఎన్ని ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న పూర్తి వివరాలను సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. నియోజకవర్గాల పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నియోజకవర్గాల ప్రత్యేక అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మండల స్థాయి అధికారులు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులకు సహకరించాలన్నారు. జిల్లాలో క్వారీలలో లో పనిచేసే కూలీలను గుర్తించి వారిని పనులకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని మైన్స్ ఏ డి ని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఇంచార్జి డిఆర్ఓ గారిని కమాండింగ్ కంట్రోల్ రూమ్ నందు మూడు షిఫ్ట్ గా డ్యూటీలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఏమైనా ఎమర్జెన్సీ ఉంటే కలెక్టర్ గారికి ఫోన్ ద్వారా తెలియజేయాలన్నారు. నలుగురు మున్సిపల్ కమిషనర్లు 25 మంది ఎంపీడీవోలు ప్రతిరోజు వారి పరిధిలో పర్యటించి చేపట్టిన పనుల కు సంబంధించి ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ఇరిగేషన్ చెరువులు, త్రాగునీటి ట్యాంకులు వద్ద ఎలాంటి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ.గంగాధర్ గౌడ్,బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీఓలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదు -జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్

## తెలియని లింకులు క్లిక్ చేస్తే మోసాలకు గురవుతారు : విద్యార్థినులకు సైబర్ భద్రత అవగాహన



రాయల్ జర్నలిజం(బాపట్ల) అక్టోబర్ 24 : “డిజిటల్ అరెస్ట్ అనే పదం చట్టంలో అసలు లేదు. అది కేవలం సైబర్ నేరగాళ్ల భయపెట్టే పద్ధతి మాత్రమే. తెలియని లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మి క్లిక్ చేస్తే తీవ్రమైన మోసాలకు గురవుతారు” అని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ తెలిపారు. జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల భాగంగా శుక్రవారం బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినుల కోసం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల పద్ధతులు, వాటి ప్రభావం, నివారణ చర్యలపై సవివరంగా వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం నేర్చుకోవాలని, విద్యార్థి దశలో నుంచే సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. “నేరస్థులు సాంప్రదాయ పద్ధతుల నుండి సాంకేతిక నేరాలవైపు మళ్లారు. మొబైల్, యాప్‌లు, సోషల్ మీడియా వేదికలను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు” అని పేర్కొన్నారు. సైబర్ మోసం జరిగితే గంటలోపే 1930 నంబరుకు ఫోన్ చేస్తేనే డబ్బు తిరిగి పొందే అవకాశం ఉంటుంది. కానీ మోసాలకు లోనవకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ఉత్తమం అని సూచించారు. 2024 నుండి దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయి. ప్రజల్లో అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని గుర్తుంచుకోవాలి. ప్రజలను భయపెట్టడం, డబ్బు దోచుకోవడమే దాని ఉద్దేశ్యం” అని స్పష్టం చేశారు. పెట్టుబడులు పెట్టేటప్పుడు ఎ న్ . ఈ . బి . ఐ నిబంధనలకు లోబడిన కంపెనీల ద్వారానే పెట్టాలి, గుర్తు తెలియని వ్యక్తుల సూచనలు నమ్మకూడదని సూచించారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ అత్యంత ప్రమాదకరమైనవి, వీటివల్ల వ్యక్తిగత డేటా లీకై, కొందరు ఆత్మహత్యకు పాల్పడేంత స్థితికి చేరిన ఉదాహరణలు ఉన్నాయని హెచ్చరించారు.ఉద్యోగ మోసాల విషయంలో మాట్లాడుతూ, “నిజమైన కంపెనీ జీతం ఇస్తుంది కానీ ఉద్యోగం కోసం డబ్బు తీసుకోదు. ఇది ప్రతి యువకుడు గుర్తుంచుకోవాలి” అన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచకపోతే సైబర్ స్టాల్కింగ్, ఆన్‌లైన్ వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎస్పీ ఉమా మహేశ్వర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు గోల్డెన్ రూల్ పేరిట మూడు ముఖ్యమైన సూత్రాలను ప్రతిపాదించారు.

1. క్లిక్ చేసే ముందు ఆలోచించాలి
2. షేర్ చేసే ముందు జాగ్రత్తగా ఉండాలి
3. వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలి

“ఈ మూడు నియమాలను పాటిస్తే మీ డబ్బు, వ్యక్తిగత సమాచారం భద్రంగా ఉంటుంది. సైబర్ నేరగాళ్ల వలలో మీరు పడరు” అని తెలిపారు. తదుపరి విద్యార్థినులతో సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించి, పాల్గొన్న వారందరికీ బాపట్ల పోలీస్ విభాగం తరఫున సర్టిఫికెట్లు అందజేశారు.



కార్యక్రమంలో బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ డి. వెంకయ్య చౌదరి, ప్రిన్సిపల్ డా. జి. శ్రీనివాసరావు, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఎస్బీ ఇన్స్పెక్టర్ నారాయణ, టౌన్ ఇన్స్పెక్టర్ రాంబాబు, సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్, సుమారు 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల సమస్యల అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలి




రాయల్ జర్నలిజం(బాపట్ల) అక్టోబర్ 24 : విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనుల సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శు క్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రతి నెల 4 వ శుక్రవారం ప్రత్యేకంగా జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనల సమస్యల కు సంబంధించి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీఓ పి.గ్లోరియా లతో కలసి విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనల సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనుల అందజేసిన సమస్యల అర్జీల ను పరిశీలించి వెంటనే పరిష్కరం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతులు మరియ గిరిజనుల సమస్యల పరిష్కరం కోసం ప్రతి నెల 4 వ శు క్రవారం ప్రత్యేకంగా నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హారు కావాలని,హాజరు కానీ అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి కొన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కాకపోవడంతో గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి మరియు జిల్లా విభిన్న ప్రతిభావంతులు మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అధికారిణిని పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డియం %డ% హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ,డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పి డి.విజయలక్ష్మి, సిపిఓ %ూూ% రాజు, ఇంచార్జి పి డి.డిఆర్డీఏ లవన్న,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ,పి డి రాధా మాధవి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేరుగా రూ.78 వేలు ఇస్తామన్నా పట్టించుకోవట్లేదు.. కారణం ఇదే..

హైదరాబాద్: ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు రూ. 78,000 వరకు రాయితీ లభిస్తున్నప్పటికీ.. తెలంగాణలో ఈ పథకం నిరాదరణకు గురవుతోంది. ఇప్పటివరకు కేవలం 19,985 ఇళ్లపైనే సోలార్ వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) అమ్మకాలు తగ్గుతాయనే భయంతో శ్రద్ధ చూపకపోవడం, పథకంపై ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడమే దీనికి ప్రధాన కారణాలు. ఈ అడ్డంకులను తొలగిస్తేనే రాష్ట్రంలో సౌర విద్యుత్ వినియోగం పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు నేరుగా రూ. 78 వేల వరకు రాయితీ అందిస్తున్నప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకంపై ప్రజలు ఆశించినంత ఆసక్తి చూపడం లేదు. కోటి ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేయాలనే జాతీయ లక్ష్యం ఉన్నప్పటికీ.. తెలంగాణలో ఇప్పటి వరకు కేవలం 19,985 ఇళ్లపైనే సోలార్ యూనిట్లు ఏర్పాటైనట్లు కేంద్ర నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ (ఎంఎన్‌ఆర్‌ఈ) (%వీచీ=జు%) తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.దేశవ్యాప్తంగా ఈ పథకానికి 63.40 లక్షల దరఖాస్తులు రాగా.. 16.73 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు పూర్తయింది. గుజరాత్‌లో 4.55 లక్షల ఇళ్లపై, కేరళలో దాదాపు లక్షన్నర ఇళ్లపై, ఆంధ్రప్రదేశ్‌లో 59,587 ఇళ్లలో ఈ వ్యవస్థ ఏర్పాటైంది. ఈ రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అమలులో చాలా వెనుకబడి ఉంది. ప్రతి ఇంటికి విద్యుత్ బిల్లు ఎంతమేర ఆదా అవుతుందనే అంశాన్ని ప్రజలకు సరిగా వివరించకపోవడం వల్లనే ఈ పథకం వెనుకబడిందని అధికారులు సైతం అంగీకరిస్తున్నారు.ఈ పథకం అమలు బాధ్యతలను విద్యుత్ పంపిణీ సంస్థలకు అప్పగించారు. అయితే.. ప్రజలు సౌర విద్యుత్ వైపు మళ్లితే సాధారణ కరెంటు అమ్మకాలు తగ్గిపోతాయనే అనుమానంతో డిస్కంలు ఈ పథకంపై శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కొత్తగా నిర్మించే ప్రతి ఇంటిపైనా సోలార్ ఏర్పాటును తప్పనిసరి చేయాలని కేంద్రం, హరిత ఇంధన నిపుణుల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటి నుంచో సూచనలు అందుతున్నా.. వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.ఈ పథకం కింద ఆర్థికంగా పెద్ద ప్రయోజనం ఉన్నా.. అది ప్రజల్లోకి పూర్తిగా చేరడం లేదు. ఒక ఇంటిపై 3 కిలోవాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సోలార్‌ను ఏర్పాటు చేస్తే, ఎంఎన్‌ఆర్‌ఈ రూ. 78 వేల రాయితీని నేరుగా ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. తొలి 2 కిలోవాట్లకు రూ. 60 వేలు రాయితీ లభిస్తుంది. మూడో కిలోవాట్‌కు రూ. 18 వేలు అదనంగా లభిస్తుంది.ఒక కిలోవాట్ సామర్థ్యం గల సౌర ఫలకాలను ఇంటిపై ఏర్పాటు చేస్తే రోజుకు సగటున 4 యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవుతుందని ఎంఎన్‌ఆర్‌ఈ అంచనా. ఈ లెక్కన 2 కిలోవాట్లతో నెలకు సుమారు 240 యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో కోటీ 35 లక్షల కరెంటు కనెక్షన్లలో.. 240 యూనిట్లలోపు వినియోగించేవే కోటీ 10 లక్షలని డిస్కంల అంచనా. ఈ ఇళ్లలో రూ. 60 వేలు రాయితీ పోగా.. యజమాని కేవలం మరో రూ. 60 వేలు భరిస్తే 2 కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రారంభ పెట్టుబడిలో సగం భరిస్తే చాలు. ఈ పథకం కింద తెలంగాణకు నిధుల పంపిణీ కూడా చాలా తక్కువగా ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ రూ. 12,102 కోట్లు రాయితీ రూపంలో అందించగా.. తెలంగాణకు ఇందులో కేవలం రూ. 144 కోట్లే వచ్చాయి.ఈ నేపథ్యంలో.. ఖమ్మం జిల్లా బోనకల్, నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలాల్లోని అన్ని ఇళ్లలో ప్రయోగాత్మకంగా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో అందరినీ ప్రోత్సహిస్తే ఈ పథకం కింద తెలంగాణకు మరిన్ని నిధులు ఇస్తామని ఎంఎన్‌ఆర్‌ఈ స్పష్టం చేసింది. పోర్టల్ సమస్యలు, డిస్కంల సహకారం లేకపోవడం వంటి అడ్డంకులను తొలగిస్తేనే ఈ పథకం తెలంగాణలో వెలుగులోకి వస్తుంది.

# సర్పంచ్ పోటీదారులకు గుడ్‌న్యూస్.. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత



హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో.. ఈ నిర్ణయానికి ఆమోదం లభించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ను తొలగించేందుకు ఆర్డినెన్స్ తేనున్నారు. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభిస్తే.. కొత్త నిబంధనలకు అమల్లోకి వస్తాయి. రానున్న స్థానిక ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు పోటీ చేయొచ్చు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా పోటీ చేసే వారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం (సెప్టెంబర్ 23) సమావేశమైన మంత్రివర్గం.. ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ను తొలగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నట్లు సమాచారం. దీంతోపాటు ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పునరుద్ధరణపై కూడా కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మంత్రివర్గం ఆమోదం లభించిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేయొచ్చు. కాగా, పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. దీంతో ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్‌లో చేసిన చట్ట సవరణను.. తెలంగాణ పంచాయతీరాజ్ అధికారులు అధ్యయనం చేశారు. రాష్ట్రంలోనూ చట్టాన్ని సవరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించారు. ఆ దస్త్రంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే సంతకం చేశారు. తాజాగా మంత్రివర్గ సమావేశంలో సమర్పించడంతో.. చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.1994లో కుటుంబ నియంత్రణను ప్రోత్సహించడంలో భాగంగా.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించారు. ఈ నిషేధంపై గతంలో పలు సందర్భాలలో హైకోర్టు, సుప్రీంకోర్టులలో కూడా వ్యాఖ్యలు దాఖలయ్యాయి. ఈ నిబంధన రాజ్యాంగంలోని సమానత్వ హక్కుకు.. విరుద్ధమనే వాదనలు వినిపించాయి. కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున.. పాత నిబంధనను మార్చాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. దీంతో 2024 డిసెంబర్ 20న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ఈ ప్రతిపాదన వచ్చింది. కానీ అప్పుడు ఈ అంశానికి కేబినెట్ ఆమోదం లభించలేదు. తాజాగా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈనెల 9నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా.. బీసీ రిజర్వేషన్ల అంశంతో వల్ల ఎలక్షన్స్‌కు బ్రేక్ పడింది. హైకోర్టు ఎన్నికలను నిలిపివేస్తూ 4 వారాలకు విచారణ వాయిదా వేసింది. ఇక సుప్రీం కోర్టు కూడా 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని చెప్పింది.

# సన్నాలకు బోనస్ డబ్బులు.. జమ కాకపోవడానికి కారణం ఇదేనా..!



హైదరాబాద్: తెలంగాణలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున ప్రకటించిన బోనస్ చెల్లింపులో ఆరు నెలల ఆలస్యం జరుగుతోంది. చాలా మంది రైతుల ఖాతాల్లో ఈ సొమ్ము ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం.. సన్న వడ్లకు వ్యవసాయ శాఖ నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడమే అని తెలుస్తోంది. వరి గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి వంటి కొలతలు సరిగా లేకపోతే బోనస్‌కు అర్హత లభించడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాలు పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ.. బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు (%ఎఎ%), వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# పేటీఎం మనీ ఇన్వెస్ట్మెంట్ స్కీమ్.. రూ.3.5 లక్షలకు రూ.40 వేల లాభం.. ఆశపడి రూ.50 లక్షలు పెడితే..



హైదరాబాద్: హైదరాబాద్‌లోని సైనిక్ పురికి చెందిన దుర్గా దాది అనే గృహిణి, 'పేటీఎం మనీ'లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మిన శివకృష్ణ అనే వ్యక్తి చెప్పిన మాటలు విని మోసపోయింది. తొలుత స్వల్ప లాభం రావడంతో నమ్మి.. ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) స్కీమ్‌లో ఏకంగా రూ. 51.5 లక్షలు వరకు పెట్టుబడి పెట్టింది. లాభాన్ని విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించగా.. మోసగాళ్లు లోన్ చెల్లించమని డిమాండ్ చేశారు. దీంతో తాను మోసపోయానని గ్రహించి.. ఆమె నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.హైదరాబాద్‌లోని సైనిక్ పురికి చెందిన ఓ గృహిణి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఆన్‌లైన్ మోసగాళ్ల వలలో పడి రూ. 51 లక్షలకు పైగా పోగొట్టుకున్నారు. పేటీఎం మనీలో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని ఒక వ్యక్తి చెప్పిన మోసపూరిత మాటలు నమ్మి ఆమె ఈ ఘరానా మోసానికి బలైంది. ఈ ఘటనపై బాధితురాలు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 20న ఒక కుటుంబ వేడుకలో దుర్గా దాది అనే గృహిణికి శివకృష్ణ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను పేటీఎం మనీలో రూ. 10 లక్షలు పెట్టుబడి పెట్టి.. రూ. 30 లక్షలు సంపాదించినట్లు అబద్ధాలు చెప్పి.. ఆమెను కూడా పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించాడు. శివకృష్ణ మాటలను నమ్మిన దుర్గా దాది.. అతడితో వాట్సాప్‌లో సంప్రదించింది. అతను పంపిన రిఫెరల్ లింక్ ద్వారా ఆమె ఒక నకిలీ 'పేటీఎం మనీ' పెట్టుబడి గ్రూప్‌లో చేరింది.ఆ గ్రూప్‌లోని సభ్యులు ఆమె వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలతో %ష్ట్రజూం://ఎబఎిఎయఎిష్ట.ఎశీఎ% అనే నకిలీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ అవ్వాలని సూచించారు. తొలుత ఆమె రూ. 3.5 లక్షలు పెట్టుబడి పెట్టగా.. రూ. 40 వేలు లాభంగా వచ్చింది. ఈ తొలి విజయం ఆమెకు ఆ గ్రూప్‌పై గుడ్డి నమ్మకాన్ని పెంచింది. తొలి లాభంతో నమ్మకం పెంచుకున్న దుర్గా దాదిని మోసగాళ్లు పెద్ద ఉచ్చులోకి లాగారు.ఆ నకిలీ పెట్టుబడి గ్రూప్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) స్కీమ్‌లో రూ. 46.9 లక్షలు పెట్టుబడి పెట్టాలని ఆమెను ప్రోత్సహించారు. దీనికి క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బైయర్ (%ు×దీ%) రూ. 40 లక్షలు అప్పు ఇస్తుందని కూడా నమ్మబలికారు. మోసగాళ్లు చెప్పినట్లుగా మొత్తం లావాదేవీలు పూర్తి చేసిన తర్వాత.. ఆమె అకౌంట్‌లో రూ. 1.3 కోట్ల లాభం వచ్చినట్లు కనిపించింది.అయితే.. ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించగా.. కేటుగాళ్లు ముందుగా లోన్ మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ముందుగా ఆమె ఒక రూ.1.5 లక్షల వరకు చెల్లించగానే.. ఆమె అకౌంట్ ఫ్రీజ్ అయిపోయింది. ఇలా మొత్తం ఆమె రూ.51.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టింది. చివరకు తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈజీ మనీ ట్రాప్‌లలో పడి, నకిలీ వాట్సాప్ గ్రూపులు, వెబ్‌సైట్‌ల మాయమాటలు నమ్మవద్దని.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు ధైర్యం చేశారు.. పాఠశాలకు తాళం వేశారు.. కారణం ఏంటంటే..



హైదరాబాద్: తెలంగాణలోని సిద్దిపేట జిల్లా దొమ్మాట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. 36 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా.. వారిలో ఒకరు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇద్దరితోనే బోధన కొనసాగుతోంది. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తగిన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం దొమ్మాట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవితవ్యం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ, పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారు. దొమ్మాట ప్రాథమిక పాఠశాలలో మొత్తం 36 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సంఖ్యకు కనీసం నలుగురు ఉపాధ్యాయులు అవసరం కాగా.. బోధించేందుకు ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు.ఈ ముగ్గురిలో కూడా ఒక ఉపాధ్యాయుడు డిప్యూటేషన్‌పై మరో పాఠశాలకు బదిలీ కావడంతో.. ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగుతోంది. ఒకేసారి ఐదు తరగతుల విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం అనేది పాఠశాలలో విద్యా నాణ్యత పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులు ప్రాథమిక దశలోనే బలహీనంగా మారే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నిరాశ వ్యక్తం చేస్తూ.. పాఠశాలకు తాళం వేసి తమ డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా.. పాఠశాలలో తగిన సంఖ్యలో ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడిని తిరిగి నియమించడంతో పాటు.. అవసరమైన అదనపు ఉపాధ్యాయులను కూడా పంపేవరకు పాఠశాల తాళం తీయబోమని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. గ్రామస్థులు కూడా తల్లిదండ్రుల ఆందోళనకు మద్దతు తెలిపి.. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితిపై తక్షణమే స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు.ఉపాధ్యాయుల కొరత ఉంది కదా అని విద్యార్థులు నిర్లక్ష్యం వహించకూడదని విద్యారంగ నిపుణులు విద్యార్థులకు సూచించారు. ఇటువంటి సమయంలో మీ పాఠ్యపుస్తకాలపై ఎక్కువ దృష్టి పెట్టండి... గ్రంథాలయాన్ని వినియోగించుకో వడం మంచిదని తెలిపారు. మీకు అర్థం కాని అంశాలను మీ స్నేహితులను అడగండి. గ్రూప్ స్టడీ ద్వారా ఇద్దరు ముగ్గురు కలిసి చదువుకుంటే ప్రతిభ మెరుగుపడుతుంది. మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి మీరు మద్దతు ఇవ్వండి.. కానీ చదువును మాత్రం విస్మరించవద్దని పేర్కొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు అలర్ట్..

## సిలబస్ తగ్గింపు, ఫస్టియర్ నుంచి ప్రాక్టికల్స్



హైదరాబాద్: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. 2026–27 విద్యా సంవత్సరం నుంచి ఈ సంస్కరణల అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం ఇక మీదట రాత పరీక్షకు 80 శాతం మార్కులు.. ఇంటర్నల్స్‌కు 20 శాతం మార్కులు కేటాయిస్తారు. కొత్తగా 'ఏసీఈ' గ్రూపు ప్రవేశపెట్టడంతో పాటు, గణితం, భౌతిక, రసాయనశాస్త్రాల్లో సిలబస్‌ను తగ్గించి.. ఎన్‌సీఈఆర్‌టీ ప్రమాణాలకు అనుగుణంగా మార్చనున్నారు. అలానే ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఆ వివరాలు..తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. పాఠశాల విద్యకు సంబంధించి మాత్రమే కాక.. ఇంటర్, డిగ్రీ విద్యార్థుల కోసం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఈక్రమంలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు కీలక అలర్ట్ జారీ చేసింది. ఇకపై ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనుంది. అలానే సిలబస్ తగ్గింపుకై చర్యలు తీసుకోవడమే కాక భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త కోర్సులను ప్రవేశ పెట్టనుంది. ఆ వివరాలు..తెలంగాణలో వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టకల్స్ నిర్వహించనున్నారు. ప్రస్తుతం సెకండియర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహిస్తుండగా.. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. అలానే వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని సబ్జెక్టుల్లో రాత పరీక్షకు గాను 80 శాతం మార్కులు.. మిగతా 20 శాతం మార్కులను ఇంటర్నల్స్‌కి కేటాయించనున్నారు. ఇప్పటి వరకు కేవలం ఇంగ్లీష్‌కు మాత్రమే ఇంటర్నల్ మార్కులు ఉండగా.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి గణితం, తెలుగు ఇలా ప్రతి సబ్జెక్ట్‌కు కూడా ఇంటర్నల్ మార్కులు ఉంటాయి. ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు కూడా ఇంటర్నల్ మార్కులు వర్తిస్తాయి.దీంతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త కోర్సు తీసుకురాబోతున్నారు. ఎకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులతో కొత్తగా 'ఏసీఈ' అనే గ్రూపును ప్రవేశపెట్టనున్నారు. అయితే ప్రస్తుత కాలంలో ఎకౌంటెన్సీకి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొత్త గ్రూపును అందుబాటులోకి తెస్తున్నారు. దీంతో పాటు.. గణితం, భౌతిక, రసాయనశాస్త్రాల్లో సిలబస్‌ను తగ్గించి, ఎన్‌సీఈఆర్‌టీ ప్రమాణాలకు అనుగుణంగా మార్చనున్నారు. పాఠ్యపుస్తకాల్లో క్యూఆర్ కోడ్‌లను ముద్రించడం ద్వారా విద్యార్థులకు అదనపు సమాచారం అందుబాటులోకి రానుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటర్ బోర్డు సూచించిన ప్రతిపాదనలకు తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మార్పులన్నీ 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పటివరకు కేవలం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిస్తుండగా.. వచ్చే సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ తప్పనిసరి కానున్నాయి.ప్రస్తుతం ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు చెందిన ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. అయితే మొత్తం మార్కులను రెండు సంవత్సరాలకు విభజిస్తారు. ఎలా అంటే ప్రస్తుతం ఎంపీసీ గ్రూపులో ఫిజిక్స్, రసాయనశాస్త్రం సబ్జెక్టులకు ఇంటర్ రెండో సంవత్సరంలో.. 30 మార్కులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే ఇకపై మొదటి సంవత్సరంలో ఒక్కో సబ్జెక్టుకు 15, రెండో సంవత్సరంలో 15 మార్కుల చొప్పున కేటాయిస్తారు. బైపీసీ గ్రూప్‌లో కూడా ఇలానే విభజించనున్నారు.

# వివాదానికి ఫుల్‌స్టాప్.. సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పి మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కొండా సురేఖ వివాదానికి తాజాగా ఎండ్ కార్డ్ పడింది. తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు తెలిపారు. కుటుంబంలో చిన్న చిన్న మనస్పర్థలు సహజమని, అందరం కలిసి ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ కుటుంబంలో తమ మధ్య వచ్చిన మనస్పర్థలు కూడా టీ కప్పులో తుపాన్‌లాంటివని సురేఖ తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖ అంశం తీవ్ర కలకలం రేపింది. కొన్ని రోజుల క్రితం సురేఖ మాజీ ఓఎస్‌డీ సుమంత్ మీద ప్రభుత్వం వేటు వేయడమే కాక.. అతడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణకు ఆదేశించింది. దీంతో మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. సుమంత్‌ని అరెస్ట్ చేయడానికి.. కొండా సురేఖ ఇంటికి వెళ్లిన పోలీసులను ఆమె కుమార్తె సుస్మిత అడ్డుకున్నారు. అంతటితో ఆగక.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ కుమార్‌ల మీద కూడా తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై విపక్షాలు సైతం విమర్శలు చేస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ అధిష్టానం రంగంలోకి దిగింది. ఈక్రమంలో తాజాగా ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడింది. కొండా సురేఖ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిక క్షమాపణలు తెలిపి ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కొండా సురేఖ వివాదానికి తాజాగా ఎండ్‌కార్డ్ పడింది. కొండా సురేఖ ఈ అంశంపై స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ తప్పు పట్టారు. కూతురు చేసిన దానికి సురేఖ బాధ్యత వహిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు తెలిపారు. గురువారం కేబినెట్ సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ ఈ వివాదంపై స్పందించారు.మంత్రివర్గ సమావేశం అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. 'మా కుమార్తె ఏదో ఆవేశంలో మాట్లాడింది. పోలీసులు ఇంటికీ రావడంతో వల్ల ఆందోళనకు గురై.. సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడింది. మా కుమార్తె చేసిన దానికి బదులుగా నేను క్షమాపణ చెబుతున్నాను' అంటూ సురేఖ ప్రకటన చేశారు.కొండా సురేఖ మాట్లాడుతూ.. 'కుటుంబం అంటే చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి. సర్దుకుని ముందుకు సాగాలి. మాది అంతా కాంగ్రెస్ కుటుంబం. టీ కప్పులో తుపాన్‌లాగా అప్పుడప్పుడు మా కాంగ్రెస్ కుటుంబంలో కూడా వివాదాలు వస్తుంటాయి. కొన్ని మనస్పర్థల వలన మాలో కూడా కొన్ని రోజుల క్రితం గొడవలు వచ్చాయి. కుటుంబం అంటే అందరం కలిసి నడవాల్సిందే. మా పాప ఆవేశంలో మాట్లాడిన దానికి నేను క్షమాపణ కోరుతున్నా. మేం అందరం సర్దుకునిపోతాం' అని కొండా సురేఖ ప్రకటించారు. దీంతో ఈ వివాదానికి ముగింపు పలికినట్లు అయ్యిందంటున్నారు విశ్లేషకులు. గతంలో పొంగులేటి కూడా ఈ వివాదంపై స్పందించిన సంగతి తెలిసిందే.

# స్మార్ట్ రేషన్‌కార్డులు తీసుకోనివాళ్లకు షాక్.. వెంటనే ఇలా చేయండి, రెండ్రోజులే ఛాన్స్




అమరావతి : కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో శ్రీకాకుళం జిల్లాలో జాప్యం నెలకొంది. 43,663 కార్డుల్లో చాలామంది లబ్ధిదారులకు ఇంకా అందలేదు. మ్యాపింగ్ సమస్యలు, వలసలు, చనిపోయిన వారి పేర్లు తొలగించకపోవడం వంటి కారణాలతో గందరగోళం నెలకొంది. ఈ నెల 25లోపు కార్డులు తీసుకోకపోతే డీలర్లు వాటిని తహసీల్దార్ కార్యాలయాలకు అప్పగించాలి. అయితే లబ్ధిదారులు వెంటనే కార్డులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఏపీ ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్డుల్లో రాజముద్ర, క్యూఆర్ కోడ్, కుటుంబ పెద్ద ఫోటో, ఇతర వివరాలతో రూపొందించారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో ఆగస్టు 25న ఈ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మొదలై చాలా రోజులు గడిచినా, చాలా మంది లబ్ధిదారులు ఇంకా తమ కార్డులను తీసుకోలేదు. జిల్లాలో మొత్తం 43,663 కార్డులు పంచాల్సి ఉండగా, అందులో 2,086 మంది చనిపోయిన వారివి అని అధికారులు తెలిపారు. ఈ నెల 25 లోపు లబ్ధిదారులు కార్డులు తీసుకోకపోతే.. డీలర్లు కారణాలు రాసి తహసీల్దార్ కార్యాలయాలకు అప్పగించాలని జిల్లా అధికారులు ఆదేశించారు.గత ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనాలకు సంబంధించి చేసిన మ్యాపింగ్ కారణంగా కార్డుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది అంటున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. చాలా మంది లబ్ధిదారులకు తమ కార్డులు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉంది. జిల్లా నుంచి చాలా మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం కూడా కార్డుల పంపిణీ సక్రమంగా జరగకపోవడానికి ఒక కారణమని డీలర్లు చెబుతున్నారు. అయితే, స్మార్ట్ కార్డులో ఉన్న లబ్ధిదారుల్లో ఎవరైనా కార్డును అందుకునేందుకు వస్తే, వారికి కార్డును అందజేయాలని అధికారులు సూచిస్తున్నారు. శ్రీకాకుళం డివిజన్‌లో 13 మండలాల్లో 20,248 కార్డులు, పలాస డివిజన్‌లో 8 మండలాల్లో 13,540 కార్డులు, టెక్కలి డివిజన్‌లో 9 మండలాల్లో 9,875 కార్డులు ఇంకా పంపిణీ చేయాల్సి ఉంది.గతంలో చనిపోయిన వారి పేర్లను తొలగించకుండా, మ్యాపింగ్‌ను పరిగణనలోకి తీసుకోకుండా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాత ప్రభుత్వానికి లబ్ధిదారుల జాబితాను పంపారట. అందుకే ఇప్పుడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తీవ్ర గందరగోళం అనే విమర్శలు ఉన్నాయి. ఈ తప్పుల తడక జాబితా ఆధారంగా ముద్రించిన స్మార్ట్‌కార్డులు లబ్ధిదారులు నివసిస్తున్న ప్రాంతాలకు కాకుండా, వారు గతంలో ఉన్న చోట్లకు చేరాయి. ఫలితంగా ప్రతి రేషన్ దుకాణంలో వందలాది కార్డులు పంపిణీ కాకుండా నిలిచిపోయాయి.శ్రీకాకుళం జిల్లాలో 93 శాతం స్మార్ట్‌కార్డులు పంపిణీ చేశామని అధికారులు చెబుతున్నారు. పంపిణీ కాని కార్డులను డీలర్ల వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు అప్పగించాలని ఆదేశించినట్లు, లబ్ధిదారులు తమ కార్డుల కోసం తహసీల్దార్లను సంప్రదించాలని వారు సూచించారు. మిగిలిన జిల్లాల్లో కూడా అదే పరిస్థితి ఉంది.. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డుల్ని వెంటనే తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఉపాధి కోసం వెళ్లినవారు ఉంటే.. కుటుంబసభ్యులకు కార్డులు అందజేస్తామని కూడా చెబుతున్నారు అధికారులు.

# కర్నూలు బస్సు ప్రమాదం.. ఆ బైక్ కారణంగానే, ప్రమాదంలో 12మంది మృతి!

అమరావతి : కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళుతున్న బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో కొందరు ప్రయాణికులు చనిపోయినట్లు, మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. గతంలో ఇలాంటి ప్రమాదమే మహబూబ్‌నగర్‌లో జరిగి భారీ ప్రాణనష్టం జరిగిన విషయం తెలిసిందే. ఈ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వో బస్సులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర శుక్రవారం తెల్లవారజామున కావేరి ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సుకు మంటలు అంటుకున్నాయి. బస్సును బైక్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బైక్ ఢీకొట్టిన తర్వాత బస్సు దాన్ని 300 మీటర్లు లాక్కెళ్లిపోయిందని ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. ప్రమాదానికి కారణమైన బైక్‌పై ఉన్న వ్యక్తి చనిపోయాడు. మృతుడిని కర్నూలు మండలం ప్రజానగర్‌కు చెందిన శంకర్‌గా గుర్తించారు. ముందు బస్సు ముందు భాగంలో మంటలు చెలరేగాయి.. ఆ తర్వాత క్రమంగా బస్సు మొత్తానికి మంటలు వ్యాపించాయి. కొద్దిసేపట్లోనే బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. ఈ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వీరిలో 20 మంది వరకు బస్సు ఎమర్జెన్సీ డోర్ పగులగొట్టి బయటపడ్డారని చెబుతున్నారు. అయితే బస్సులో ఇప్పటి వరకు 11 మృతదేహాలను గుర్తించారు.. మిగిలిన వారి ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదం నుంచి బస్సు డ్రైవర్, క్లీనర్ తప్పించుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కర్నూలుకు 20 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఈ బస్సు ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. వింజమూరు మండలం గొల్లవారిపల్లికి చెందిన గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో గొల్ల రమేశ్ (35), అనూష (30), మన్విత (10), మనీశ్ (12) చనిపోయినట్లు గుర్తించారు. కర్నూలులో జరిగిన ప్రమాద ఘటనపై కలెక్టర్ సిరి కీలక ప్రకటన చేశారు. బస్సు నుంచి 11 మంది మృతదేహాలను బయటకు తీసినట్లు తెలిపారు. ఈ బస్సు ప్రమాదానికి సంబంధించి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో: 91211 01059.
ఘటనాస్థం దగ్గర: 91211 01061.
కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో: 08518–277305.
కర్నూలు పోలీసు స్టేషన్‌లో: 91211 01075.
కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో (హెల్ప్ డెస్కు) : 94946 09814, 90529 51010

కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు.. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. చనిపోయినవారి కుటుంబాలకు రూ.2 లక్షలు.. గాయపడినవారికి రూ.50వేలు సాయం ప్రకటించారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనను అధికారులు దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎస్‌తో పాటు ఇతర




అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత స్థాయి యంత్రాంగం అంతా ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. క్షతగాత్రులకు, బాధితులకు అవసరమైన సహకారం అందించాలని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం సూచించారుకర్నూలు జిల్లాలో జరిగి బస్సు ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. తనను తీవ్రంగా కలచివేసిందనిజ.. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# శ్రీశైలం ఆ జిల్లాలో విలీనం.. మళ్లీ ఆసక్తికర చర్చ.. ఇంతకీ ఏం జరుగుతోంది!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనపై దృష్టి సారించింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రతిపాదనలు తెరపైకి రాగా, శ్రీశైలంను అందులో కలపనున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే, మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఈ వార్తలను ఖండించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది కేవలం పుకార్లని ఆయన స్పష్టం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు ఇలాంటివి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనపై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు మార్కాపురం జిల్లా తెరపైకి వచ్చింది. ప్రకాశం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసే దిశగా అడుగులుపడుతున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం మార్కాపురం జిల్లా ఏర్పాటు అంశంపై ప్రతిపాదనలు పంపాలని సీసీఎల్‌ఏ అధికారులు ప్రకాశం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అలాగే కందుకూరు, అద్దంకి నియోజ కవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై కూడా నివేదిక కోరారు. అయితే మార్కాపురం జిల్లా ఏర్పాటు అంశం తెరపైకి రావడంతో మరోసారి శ్రీశైలం ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. ఇటీవల శ్రీశైలాన్ని మార్కాపురంలో కలుపుతారంటూ ప్రచారం జరిగింది. అయితే తాజాగా మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడంతో.. మరో ప్రచారం జరుగుతోంది. కొత్తగా ఏర్పడనున్న మార్కాపురం జిల్లాలో శ్రీశైలాన్ని చేర్చాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.. అయితే దీనిపై అధికారుల నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలలోని 26 మండలాలతో పాటు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మండలాన్ని కూడా ఈ కొత్త జిల్లాలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉందనే ప్రచారం ఉంది.అయితే శ్రీశైలంను మార్కాపురం జిల్లాలో కలపాలనే అంశంపై ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. మార్కాపురం నుంచి శ్రీశైలం కేవలం 84 కిలోమీటర్ల దూరంలో ఉంది. నంద్యాలకు శ్రీశైలం 165 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ క్రమంలోనే కొందరు.. మార్కాపురం శ్రీశైలంకు దగ్గరలో ఉంది కాబట్టి శ్రీశైలంను మార్కాపురం జిల్లాలో కలపాలనే వినతులు సమర్పించారట. అయితే ప్రభుత్వం ఈ అంశంపై స్పందించాల్సి ఉంది.అయితే శ్రీశైలంను మార్కాపురం జిల్లాలో కలుపుతారనే ప్రచారంపై ఇప్పటికే మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి క్లారిటీ ఇచ్చారు. శ్రీశైలాన్ని కొత్తగా ఏర్పాటు చేయనున్న మార్కాపురం జిల్లాలో కలపనున్నారనే వార్తల్లో నిజం లేదన్నారు. ప్రజలు ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాలను కలిపి మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదన మాత్రమే ఉందన్నారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందన్నారు.కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రెండు జిల్లాల మధ్య గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి. ప్రజలు ఈ కుట్రలను గుర్తించి, ఎలాంటి ఆందోళనకు గురికావద్దని.. ఇలాంటి అవాస్తవాలను మీడియాలో, సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. శ్రీశైలాన్ని ఈ కొత్త జిల్లాలో కలపనున్నారనే వార్తలు కేవలం పుకార్లు మాత్రమేనని, వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు.

# ఏపీలో కొత్తగా మరో రైల్వే లైన్..

**ఈ రూట్‌లో రూ.2,505 కోట్లతో, బెంగళూరు త్వరగా వెళ్లొచ్చు**



అమరావతి :పులివెందులకు కొత్త రైల్వే లైన్ రానుంది. కడప-బెంగళూరు మార్గంలో ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి మధ్య 110 కిలోమీటర్ల లైన్ నిర్మాణానికి బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుతో రాయలసీమ పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. ఉద్యాన పంటలు, ఖనిజాల రవాణా సులభతరం అవుతుంది. బెంగళూరుకు ప్రయాణం కూడా వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే కడప, అనంతపురం జిల్లాలకు కూడా ఉపయోగంగా ఉంటుంది.ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఎట్టకేలకు కడప జిల్లా పులివెందులకు రైల్వే ప్రాజెక్ట్ రానుంది. కడప-బెంగళూరు మార్గాన్ని పులివెందుల మీదుగా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి మధ్య 110 కిలోమీటర్ల లైన్ నిర్మాణానికి బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.2,505.89 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఓబులవారిపల్లె-గుంతకల్లు మధ్య మరో రెండు లైన్ల నిర్మాణానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓబులవారిపల్లె-రేణిగుంట మధ్య ఇప్పటికే రెండు లైన్లు ఉండగా, మూడో లైన్‌ను కూడా నిర్మించాలని నిర్ణయించారు.ఈ రైల్వే లైన్ల విస్తరణ పులివెందుల మీదుగా ప్లాన్ చేయడంతో రెండు జిల్లాలు పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. కడప జిల్లాలో ఉద్యాన పంటలు, ఖనిజాలు, బొగ్గు రవాణా సులభతరం అవుతుందని భావిస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలు దీనివల్ల లబ్ధి పొందుతాయంటున్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌లను అధికారులు సిద్ధం చేసి పంపారు. పులివెందులకు రైల్వే లైన్ రావడంతో బెంగళూరు వెళ్లేవారికి కూడా ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు. అలాగే బెంగళూరుకు త్వరగా వెళ్లొచ్చంటున్నారు. ప్రస్తుతం కర్నూలు, కడప, గుంతకల్లు, రేణిగుంట రైల్వే లైన్ ఉంది. ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటలోకి వస్తే బెంగళూరు వెళ్లేవారికి కనెక్టివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే కడప జిల్లాలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు.. అరటి, బత్తాయి వంటి పంటల్ని రవాణా చేసేందుకు కూడా ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే కొత్తగా వచ్చే పరిశ్రమలకు సంబంధించి కనెక్టివిటీ కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ రైల్వే లైన్ డీపీఆర్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. అలాగే రాయసీమలో ఈ రైల్వే లైన్ కీలకంగా మారుతుందని భావిస్తున్నారు. మొత్తం మీద పులివెందుల మీదుగా రైల్వే లైన్ ప్రతిపాదనలపై ప్రజలు ఆనందంలో ఉన్నారు. ఈ రైల్వే లైన్ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీకి కేంద్రం శుభవార్త.. యాక్సెస్ కంట్రోల్డ్ కారిడార్‌కు గ్రీన్ సిగ్నల్



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ముప్పవరం నుంచి కాజా వరకు 100 కిలోమీటర్ల భాగాన్ని యాక్సెస్ కంట్రోల్డ్ రహదారిగా అభివృద్ధి చేయనున్నారు. ఈ హైవేపై వాహనాల రద్దీ దృష్టిలో పెట్టుకుని.. యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు ఎన్‌హెచ్‌ఏఐ ప్రణాళికలు రూపొందిస్తోంది. అందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు టెండర్లు పిలిచింది. టెండర్ పొందిన కంపెనీ ఈ డీపీఆర్ పనులు ప్రారంభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవేపై.. ముప్పవరం నుంచి కాజా వరకు ఉన్న భాగాన్ని యాక్సెస్ కంట్రోల్డ్ రహదారిగా నిర్మించనున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఈ జాతీయ రహదారి ఆరు వరుసలుగా ఉంది. అయితే అనేక చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఉండటం, కొడికొండ- ముప్పవరం హైవేపై వచ్చే వాహనాలు కూడా కలవడం వల్ల.. రహదారిపై రద్దీ పెరుగుతోంది. యాక్సెస్ కంట్రోల్డ్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తే.. వాహనాల వేగం పెరుగుతుందని కేంద్రం యోచిస్తోంది. అంతేకాకుండా, ఈ రహదారి యాక్సెస్ కంట్రోల్డ్‌గా మారితే.. సమీప గ్రామాల సౌకర్యార్థం కొత్త సర్వీస్ రోడ్లు రానున్నాయి. ఈ కారిడార్‌కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేసేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) కసరత్తు చేస్తోంది. ఇప్పటికే డీపీఆర్ రూపొందించేందుకు టెండర్లు ఆహ్వానించారు.చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై బాపట్ల జిల్లా మేదరమెట్ల సమీపంలోని ముప్పవరం నుంచి.. గుంటూరు జిల్లా కాజ వరకు 100 కిలోమీటర్ల మార్గాన్ని యాక్సెస్ కంట్రోల్ కారిడార్‌గా మార్చనున్నారు. కాగా, ఇప్పటికే బెంగళూరు- కడప- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ యాక్సెస్ కంట్రోల్డ్ కారిడార్ నిర్మాణం చేపట్టింది కేంద్రం. అందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలోని బెంగళూరు- హైదరాబాద్ జాతీయ రహదారి- 44లో ఉన్న కొడికొండ నుంచి.. బాపట్ల జిల్లాలోని చెన్నై- కోల్‌కతా హైవే- 16పై ముప్పవరం వరకు కొత్త రహదారి నిర్మిస్తున్నారు. 342 కిలోమీటర్ల మేర ఈ కారిడార్‌ను 14 ప్యాకేజీలుగా అభివృద్ధి చేస్తున్నారు. నాలుగు వరుసలుగా చేపట్టిన బెంగళూరు- కడప- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ యాక్సెస్ కంట్రోల్ కారిడార్.. ముప్పవరం వద్ద చెన్నై- కోల్‌కతా హైవేతో అనుసంధానం అవుతుంది. దీంతో ఇప్పటికే చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు.. అదనంగా కొడికొండ- ముప్పవరం కొత్త హైవే నుంచి వచ్చే వాహనాలు కలుస్తాయి. దీంతో జాతీయ రహదారి- 16పై రద్దీ మరింత పెరుగుతుంది. అందుకోసమే.. ముప్పవరం నుంచి కాజ సమీపంలోని విజయవాడ పశ్చిమ బైపాస్ మొదలయ్యే ప్రాంతం వరకు.. ఇప్పుడున్న ఆరు వరుసల రహదారిని 100 కిలోమీటర్ల మేర యాక్సెస్ కంట్రోల్డ్‌గా మారుస్తారు. 100 కిలోమీటర్ల మేర యాక్సెస్ కంట్రోల్డ్ కారిడార్ చేపడితే.. ఇప్పటివరకు అనేక గ్రామాల వద్ద ఉన్నట్లుగా.. చెన్నై-కోల్‌కతా హైవేపైకి వెళ్లేందుకు, హైవే నుంచి గ్రామాల్లోకి వెళ్లేందుకు వీలు ఉండదు. 100 కిలోమీటర్ల భాగంలో కేవలం నాలుగైదు చోట్ల మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్ ఉంటుంది. అంతేకాకుండా.. ప్రస్తుతం కొన్ని గ్రామాల వద్దే ఉన్న సర్వీస్ రోడ్లు.. 100 కిలోమీటర్ల పొడవునా నిర్మిస్తారు. యాక్సెస్ కంట్రోల్డ్ కారిడార్ వల్ల.. చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే వాహనాలు వేగంగా అమరావతికి చేరుకునే అవకాశం ఉంటుంది.

# ఐటీఐ చదివినవారికి బంపరాఫర్..

**ఏడాది పాటూ ఆర్టీసీ ఉచిత శిక్షణ, నెలకు రూ.7వేలు ఇస్తారు**





అమరావతి : ఐటీఐ చదివిన యువతకు ఏపీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. వివిధ ట్రేడ్‌లలో అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తోంది. డీజిల్ మెకానిక్, ఫిట్టర్ వంటి ట్రేడ్‌లలో శిక్షణ పొందిన వారికి ఏడాది పాటు శిక్షణతో పాటు నెలకు రూ.7 వేల స్టైపెండ్ కూడా అందిస్తుంది. ఈ శిక్షణ పూర్తయ్యాక ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. అర్హులైన వారు వెంటనే అప్రెంటీస్ కోసం దరఖాస్తు చేసుకోండి! దీఆంధ్రప్రదేశ్‌లో ఐటీఐ చదివి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు చూస్తున్న యువతకు ఏపీఎస్ఆర్టీసీ తీపికబురు చెప్పింది. ఐటీఐ విద్యార్హతతో అప్రెంటిస్‌షిప్ అవకాశాన్ని కల్పిస్తోంది. వివిధ ట్రేడ్‌లలో శిక్షణ పొందిన వారికి ఆర్టీసీ డిపోల్లోని గ్యారేజీల్లో అప్రెంటిస్‌గా పనిచేసే అవకాశం లభిస్తుంది. డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, వెల్డర్, పెయింటర్, మెషినిస్టు, ఎలక్ట్రీషియన్ వంటి ట్రేడ్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 8 ప్రభుత్వ, 30 ప్రైవేట్ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి.. అక్కడ శిక్షణ పూర్తి చేసుకున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఐటీఐ చదివినవారు ఈ అప్రెంటీస్‌కు అర్హులు. ఐటీఐలో అభ్యర్థులకు వచ్చిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను బట్టి ధ్రువపత్రాల పరిశీలనకు పిలుస్తారని అధికారులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు కర్నూలులోని ఆర్టీసీ జోనల్ స్టాఫ్ శిక్షణ కాలేజీలో వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటుగా ఒక సెట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు. అప్రెంటీస్ కోసం ఎంపికైన వారికి ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఏడాది పాటు ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తుంది. వీరికి నెలకు రూ.7 వేల వరకు స్టైఫండ్ కూడా ఇస్తారు. ఈ అప్రెంటీస్ పూర్తిచేసిన వారికి ఏపీఎస్ఆర్టీసీ ధ్రువపత్రాలను కూడా అందజేస్తుంది. ఈ అప్రెంటిస్‌షిప్ విజయవంతంగా పూర్తిచేసినవారికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రాధాన్యం ఇస్తారు.. ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారు. అభ్యర్థులకు ఏవైనా అనుమానాలు ఉంటే కర్నూలు ఆర్టీసీ స్టాఫ్ శిక్షణ కార్యాలయం ఫోన్ నంబర్ 08518-257025 (ఉదయం 10.30గం. నుంచి సాయంత్రం 5 గం. వరకు) సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. అప్రెంటీస్ ఖాళీల విషయానికి వస్తే.. 'డీజిల్ మెకానిక్‌లో (197), మోటార్ మెకానిక్ (28), ఎలక్ట్రీషియన్ (24), వెల్డర్ (06), పెయింటర్ (06), మెషినిస్టు (05), ఫిట్టర్(05), డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్‌లో 6 వరకు ఖాళీలు ఉన్నాయి' అని అధికారులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వావ్ ఐడియా అదిరింది.. వేస్ట్ ఇంజిన్ ఆయిల్‌తో స్టవ్.. గ్యాస్ ఖర్చు లేకుండా



అమరావతి :పెరుగుతున్న గ్యాస్, కరెంటు బిల్లులతో విసిగిపోయిన ఓ వ్యక్తి సరికొత్త ఆవిష్కరణ చేశాడు. వృథాగా పారబోసే ఇంజిన్ ఆయిల్‌తో నడిచే స్టవ్‌ను సృష్టించాడు విజయనగరం జిల్లా బొండపల్లికి చెందిన కాసా సత్యనారాయణ. కేవలం 100 మిల్లీలీటర్ల ఆయిల్‌తో ముగ్గురికి సరిపడా వంట చేయొచ్చని తెలిపాడు. గతంలో చదువుకున్న ఐటీఐ పరిజ్ఞానంతోనే రూ.2,500 ఖర్చుతో దీన్ని తయారు చేసినట్లు వెల్లడించాడు. ప్రభుత్వ వసతి గృహాల్లో దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సత్యనారాయణ కోరుతున్నాడు."అవసరమే ఆవిష్కరణలకు మూలం" అనే సామెత చాలా మంది వినే ఉంటారు. అవసరం లేదా ఏదైనా సమస్యకు పరిష్కారం కనుక్కోవాలనే ప్రయత్నమే కొత్త ఆవిష్కరణలు పుట్టడానికి దారి తీస్తుందని అని చెబుతారు. అవసరం వారి చేత అలా ఆలోచించేలా చేస్తుందని అంటారు. అలాంటి ఒక అవసరమే ఓ వ్యక్తికి వచ్చింది. పెరుగుతున్న గ్యాస్, కరెంటు బిల్లుల వల్ల విసుగెత్తి పోయాడు. ఎలాగైనా దీనికి పరిష్కారం తీసుకురావాలనుకున్నాడు. తన ఆలోచనకు పదును పెట్టి.. గతంలో చదివిన ఐటీఐ అనుభవాన్ని రంగరించి కొత్త ఆవిష్కరణ చేశాడు. వాహనాల్లో వాడిన తర్వాత వృథాగా పారబోసే ఇంజిన్ ఆయిల్‌తో నడిచే స్టవ్‌ను సృష్టించాడు. దీంతో అతడిని అందరూ అభినందిస్తున్నారు.వాహనాల్లో వాడిన తర్వాత వృథాగా పోయే ఇంజిన్ ఆయిల్‌కు సరికొత్త అర్థం చెప్పాడు విజయనగరం జిల్లా బొండపల్లికి చెందిన కాసా సత్యనారాయణ. గ్యాస్ అవసరం లేకుండా.. వాడిన ఇంజిన్ ఆయిల్‌తో నడిచే స్టవ్ ఆవిష్కరించాడు. అందులో ఇంధనంగా ఇంజిన్ ఆయిల్‌ను వేసి.. స్టవ్ మండేలా చేశాడు. అయితే 100 మిల్లీలీటర్ల వృథా ఇంజిన్ ఆయిల్‌తో ముగ్గురికి సరిపోయేలా వంట చేయొచ్చని చెబుతున్నాడు సత్యనారాయణ. ఒక కుటుంబానికి నెలకు 8 నుంచి 10 లీటర్ల ఆయిల్ సరిపోతుందని వివరించాడు. దీనివల్ల కరెంటు బిల్లు ఎక్కువ రాదని చెప్పాడు.చిన్న స్టాండుపై ఐదు లీటర్ల సామర్థ్యం కలిగిన చిన్న ఇనుప ట్యాంకు ఏర్పాటు చేశాడు. దాన్ని వృథా ఇంజిన్ ఆయిల్‌తో నింపాడు సత్యనారాయణ. మరో స్టాండుపై పొయ్యి ఏర్పాటు చేశాడు. దానికి విద్యుత్తుతో పనిచేసే మోటారు అమర్చాడు. ట్యాంకులోని ఇంధనాన్ని ఒక్కో చుక్కగా.. ట్యాప్ ద్వారా స్టవ్ గొట్టంలోకి వెళ్లేలా రూపొందించాడు. అదే సమయంలో మోటారు సాయంతో మంట వెలిగిస్తే.. వంటలు చేసుకోవచ్చు. తర్వాత ఆయిల్ సరఫరా, మోటార్‌ను ఆపేస్తే సరిపోతుంది.చదువుకునే దశలో ఐటీఐలో నేర్చుకున్న పరిజ్ఞానంతోనే ఈ ఇంజిన్ ఆయిల్ స్టవ్ తయారు చేసినట్లు సత్యనారాయణ తెలిపాడు. స్టవ్, ఇంధనం ట్యాంకు స్టాండ్‌లు.. ట్యాప్, చిన్న మోటారు, ఫ్యాన్ రెగ్యులేటర్, మిగిలిన పరికరాలకు.. రూ.2,500 ఖర్చు అయినట్లు చెప్పాడు. ఇక మార్కెట్లో వృథా ఇంజిన్ ఆయిల్ లీటరు రూ.25కే దొరుకుతుందని.. ఇప్పుడు దాన్నే ఇంట్లో వంట చేసేందుకు వినియోగిస్తున్నట్లు తెలిపాడు. తాను తయారుచేసిన ఈ ఇంజిన్ ఆయిల్ స్టవ్ విధానాన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లలో ప్రయోగాత్మకంగా అమలుచేయాలని సత్య నారాయణ కోరాడు. ఇలా ఇంజిన్ ఆయిల్ మండించి వంట చేసుకునే వెసులుబాటు ఉందని నిపుణులు కూడా చెబుతున్నారు.

# ఇల్లు కట్టుకున్నవారికి డబ్బులు రాలేదా.. వెంటనే ఇలా చేయండి, అధికారుల సూచన



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పేదల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కర్నూలు జిల్లాలో 52,076 ఇళ్ల నిర్మాణం జరుగుతుండగా, లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్స్ ఏర్పాటు చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులకు సహాయం అందించేందుకు దరఖాస్తుల స్వీకరణ మళ్లీ ప్రారంభమైంది. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన. ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే కర్నూలు జిల్లాలో పేదల కోసం 52,076 ఇళ్ల నిర్మాణం చేస్తోంది. అయితే ఈ మేరకు ఈ ఇళ్ల లబ్ధిదారులకు సహాయం అందించేందుకు.. ఇళ్లకు సంబంధించిన బిల్లులు, ఇతర సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సచివాలయంలో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు అధికారులు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ లేదా వార్డు అమెనిటీస్ కార్యదర్శి కేంద్రంలో, హౌసింగ్ ఏఈ మండల స్థాయిలో అందుబాటులో ఉంటారు. ఒకవేళ ఇళ్లకు సంబంధించి ఏవైనా ఇబ్బందులుంటే గ్రామ, వార్డు కార్యదర్శులను, మండల స్థాయిలో హౌసింగ్ ఏఈలను సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.ఒకవేళ ఇళ్లకు సంబంధించిన సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కాకపోతే.. లబ్ధిదారులు నేరుగా జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం నంబరు 08518-257481కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని అధికారులు తెలిపారు. ఈ ఫోన్ నంబర్‌కు కాల్ చేసి ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు మాట్లాడొచ్చని.. అప్పటి వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఒకవేళ లబ్ధిదారులకు సమస్యలు ఉంటే వెంటనే సంప్రదించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యల్ని పరిష్కరిస్తామని అధికారులు తెలియజేస్తున్నారు.మరోవైపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతిల్లు కట్టాలనే కలను నిజం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై)- గ్రామీణ పథకం కింద అర్హులైన వారికి సహాయం అందించడానికి సిద్ధమైంది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇళ్లు లేని కుటుంబాలు చాలా ఉన్నాయని సర్వేలో తేలింది. దీంతో సీఎం చంద్రబాబు అర్హులకు సహాయం అందించాలని కేంద్రానికి లేఖ రాసి కోరారు. కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చింది.. దీంతో రెండు నెలలుగా నిలిచిపోయిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మళ్లీ మొదలైంది. నవంబర్ 5వ తేదీ వరకు గృహనిర్మాణ సంస్థ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ కుటుంబాలకు సాయం అందించాలని భావిస్తున్నారు.. అందుకే దరఖాస్తుల స్వీకరణను మళ్లీ ప్రారంభించారు.సొంతింటి నిర్మాణానికి ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలను.. గృహ నిర్మాణ సంస్థ ఇప్పటికే పీఎంఏవై 2.0 డిమాండ్ సర్వే ద్వారా గుర్తించింది. ఎవరికైనా సొంత స్థలం ఉండి, లే అవుట్‌లో స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకుంటే.. ఆ స్థలం డాక్యుమెంట్లతో పాటుగా రేషన్ కార్డు, ఆధార్, ఓటర్ ఐడి, పాన్, బ్యాంక్ అకౌంట్ బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో దరఖాస్తు పూర్తి చేసి గడువులోగా గృహనిర్మాణ సంస్థ కార్యాలయాల్లో అందిస్తే సాయం అందిస్తారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# PM Modi Condoles Deaths In Andhra Bus Fire, Announces Ex-Gratia



Prime Minister Narendra Modi on Friday expressed grief over the loss of lives in a bus fire incident in Andhra Pradesh's Kurnool district. "Extremely saddened by the loss of lives due to a mishap in Kurnool district of Andhra Pradesh," Modi said in a post on X.At least 12 persons were killed after a private bus heading towards Hyder abad caught fire after colliding with a two-wheeler near Chinnatekur in Kurnool district. "My thoughts are with the affected people and their families during this difficult time. Praying for the speedy recovery of the injured," the prime minister said. "An ex-gratia of Rs 2 lakh from PMNRF would be given to the next of kin of each deceased.The injured would be given Rs 50,000," the PM said. Initial reports said there were about 40 persons in the bus when the motorcycle collided with it and got dragged underneath with its fuel cap open, triggering the blaze.The bus door got jammed due to a short circuit and the vehicle was completely gutted within minutes. Most survivors were aged between 25 and 35 years, police said.

# Piyush Pandey Death News: Advertising Legend, Who Made Fevicol and Vodafone's Pug Ad, Passes Away At 70



Renowned advertising figure Piyush Pandey, celebrated for his work on campaigns like Fevicol and Vodafone's pug ad, has passed away at 70. His creative contributions have left a lasting impact on India's advertising landscape. Pandey's innovative ideas, such as Cadbury's 'Kuch Khaas Hai' and Asian Paints' 'Har Khushi Mein Rang Laye', have become integral to Indian pop culture. Pandey's influence extended beyond commercial advertising. His slogan "Ab ki baar, Modi sarkar," crafted for Prime Minister Narendra Modi's 2014 election campaign, became a widely recognised political phrase. Union Commerce Minister Piyush Goyal expressed his sorrow over Pandey's death, calling him "a phenomenon in the world of advertising."Pandey held prestigious roles at Ogilvy, serving as Chief Creative Officer Worldwide in 2019 and Executive Chairman India. His accolades include the LIA Legend Award in 2024 and the Padma Shri in 2016. His first advertisement was a print ad for Sunlight Detergent, marking the beginning of an illustrious career.His portfolio is vast and varied, featuring campaigns like the Polio awareness initiative with Amitabh Bachchan, Fevikwik's "Todo Nahin, Jodo", Ponds' Googly Woogly Woosh, Vodafone's ZooZoo ads, Gujarat Tourism promotions, and anti-smoking efforts for the Cancer Patients Association.Close friend Suhel Seth shared his grief on X: "Deeply saddened at the loss of my dearest friend Piyush Pandey. India has lost not just a great advertising mind but a true patriot." Seth referenced "Mile Sur Mera Tumhara," a patriotic song from the National Integration campaign in 1988 that Pandey sang.Goyal further remarked on Pandey's storytelling prowess: "His creative genius redefined storytelling, giving us unforgettable narratives. To me, he was a friend whose brilliance shone through his authenticity." He added that Pandey leaves behind a void difficult to fill.Pandey's legacy is marked by creativity and innovation that reshaped Indian advertising. His work continues to inspire many in the industry. The impact of his campaigns will be remembered by audiences across generations.

# UP To Get Every 100 Km On Expressways: Yogi Adityanath Approves



In a sweeping push to modernize emergency response across Uttar Pradesh, Chief Minister Yogi Adityanath has ordered the creation of compact fire stations every 100 kilometers along the state's expressways. The goal: ensure rescue teams can reach accident sites within the critical "golden hour," when timely intervention can save lives.The directive came during a high-level review of the Fire and Emergency Services Department, where the Chief Minister unveiled a comprehensive restructuring plan to match the state's surging population, industrial growth, and urban expansion.The State Fire Training College will receive additional staffing to enhance training and research capabilities.Specialized Disaster Units Across All Zones: CM Yogi also called for the formation of advanced disaster management units in each of the state's eight zones. These teams will be equipped to handle chemical, biological, and radiological threats, as well as fires in high-rise buildings. Personnel will undergo rigorous training to respond to complex emergencies, marking a shift from traditional firefighting to a full-spectrum disaster response model. Airport Deployments and Strategic Coverage: Fire service teams have already been stationed at key airports including Kushinagar, Azamgarh, Shravasti, Kanpur Nagar, Ayodhya, Aligarh, Moradabad, Chitrakoot, and Sonbhadra - part of a broader strategy to fortify fire safety infrastructure at high-risk and high-traffic locations.Vision for a Modern Emergency Force: Emphasizing the department's role in safeguarding lives and property, CM Yogi urged officials to embrace technology, improve coordination, and stay ahead of emerging threats. His vision is to transform Uttar Pradesh's fire services into a dynamic, multifunctional emergency force - one that integrates rescue, disaster management, and medical support to protect every citizen.

# DCM Kalyan Changed Attires: What's Up?



Andhra Pradesh, deputy chief minister, Pawan Kalyan had mostly been sporting all white outfits while making public appearances. But for a change, he has now slipped into casual outfits.In the recent weeks, Pawan Kalyan is mostly seen in coloured shirts and pants, more often than not. This is incomplete contrast to his previous clothing choices as he was mostly seen in white Kurta while making public appearance back in the day.It has become a completely new visual optic to see Pawan Kalyan in this stylish new clothing patterns. This must have been a conscious decision from Pawan Kalyan to change his styling choices.In the recent times itself, Pawan Kalyan was seen in a variety of clothing choices as he wore blue, light grey, and green shirts. This was not a part of his stable clothing choices in the recent weeks, as he had been entirely confining himself to white pattern outfits.It is a completely new experience to watch Pawan Kalyan in this new set of styling choices after having seen him in white Kurta for the last few years.Even fans had been calling for Pawan Kalyan to change his styling over the last few months and he appears to have acknowledged the same with these new pics. Nev ertheless, it is good to see Kalyan revamping his clothing patterns for whatever reason.The deputy chief minister has clearly decided to make amends to his clothing options and his fans simply couldn't have asked for more.

# Jubilee Hills Election: Too Many Withdrawals




It is already known that the Jubilee Hills Assembly constituency is going for by election soon. The scrutiny of nominations for the Jubilee Hills Assembly by-election ended today, and 81 candidates are now left in the contest.The Election Commission of India rejected the nominations of 130 independent candidates for different reasons such as incomplete documents and procedural errors.Tomorrow, October 24, is the last day for candidates to withdraw their nominations. Political activity has picked up speed as all major parties Congress, BRS, and BJP are trying to convince many independent candidates to step down from the race. Their main aim is to prevent a split in votes, which could impact the chances of their official candidates.The final list of candidates will be announced by tomorrow evening, after the withdrawal deadline ends. Jubilee Hills, being one of the most prominent constituencies in Hyderabad, is witnessing a lot of attention and political drama.With so many candidates initially filing nominations, this bypoll has turned into a major political event. All eyes are now on how many contestants will actually remain in the final list and how the competition shapes up in the coming days.

# 20 Dead As Hyd-Bengaluru Bus Catches Fire!



The highway between Hyderabad and Bengaluru is one of the busiest roads in India, and we generally see several commuters frequenting the same. But in what could be considered an extremely shocking incident, 25 people are fear to dead as a private travels bus caught on fire in the Hyderabad and Bengaluru Highway.According to preliminary reports, around 40 people were on board for a private bus travelling from Bengaluru to Hyderabad last night. The bus was completely gutted in flames, resulting in a heavy loss of life.It is being established that at least 29 people are fear dead in this shocking bus accident and the fat could go up based on further medical treatment.The mishap occurred near Chinnatekur village in Kallur mandal, close to Ullindakonda Cross, about 20 kilometres from Kurnool town. The fire reportedly broke out around 3:30 a.m. in the front portion of the Bengaluru –Hyderabad bound private Travels bus and quickly spread throughout the vehicle.As the blaze intensified, 19 passengers managed to break open the emergency exit and escape with minor injuries. The injured were rushed to Kurnool Government Hospital for treatment.According to locals, 42 people were traveling in the bus at the time of the accident and only 19 people survived escaping from the emergency exit. A two wheeler rammed into the bus causing the fire. More details are awaited.

# Hyderabad Development: Jagan Credits YSR!



Former chief minister of Andhra Pradesh, Jagan Mohan Reddy sat in front of the media today, and he had a set of interesting remarks about the credit for Hyderabad's development.Jagan credited YS Rajasekhar Reddy and other chief minister over Chandrababu Naidu when it comes to the overall development of the city demographic. The farmer chief minister, even expose the facts regarding the Google data Centre in Vizag.Speaking to the media here on Thursday, he said Chandrababu has been making false claims about the Data Center and attempting to hijack credit, even though the YSRCP had sown the seeds for the project. He is at his old game again, just as he took credit for Hyderabad's Cyber Towers.Criticizing Chandra babu's false claims, Jagan Mohan Reddy said, "He is boasting about bringing Google to Vizag and replaying the same script as with Hyderabad's Cyber Towers, which were actually the effort of N. Janardhan Reddy.Unlike his claims, Hyderabad developed during YS Rajasekhar Reddy's tenure, and progress continued thereafter. Chandrababu has always been known for hijacking credit rather than creating it."He clarified that Google and Adani are business associates, and the seeds of the Data Center were sown when YSRCP was in office. "Adani is investing Rs 87,000 crore in the project, and Google will take over once it is built. The credit belongs to the YSRCP, not Chandrababu. What he is doing is pure credit chori," he said.

# Indians Are Best Immigration Population in USA?



The volume of the immigration population in the United States has been on a constant rise, and this is not going to stop in the near future either. But if we put together the cumulative data, it is evident that Indians are the best immigration population in the country.New research shows that Indian immigrants deliver the largest positive 30-year fiscal impact to the U.S. federal government. On average, an Indian immigrant and their descendants save the government $1.7 million over 30 years the highest among all major countries of origin.In comparison, immigrants from China contribute about $900,000, the Philippines $650,000, Colombia $500,000, Venezuela $400,000, the Dominican Republic $200,000, and Cuba $150,000 over the same period.These numbers represent the net fiscal benefit taxes paid minus government spending on public services and benefits. The data highlight how Indian immigrants, known for their high education levels and strong presence in sectors like technology, healthcare, and entrepreneurship, significantly strengthen the U.S. economy.While social media debates often misrepresent the impact of immigrants, this research makes it clear that Indian immigrants are a major fiscal asset. Their long-term economic contribution far exceeds that of any other group analyzed, reflecting both their productivity and the success of U.S. immigration policies that attract high-skilled talent.In fiscal terms, India's diaspora contributes more per person to the U.S. than any other immigrant group saving nearly $1.7 million per family line over three decades.Tags:
IndianImmigrants
USImmigration FiscalImpact
HighSkilledImmigrants
IndianDiaspora USTech
Healthcare Entrepreneurship
EconomicContribution
USANews

# Covid vaccines helping cancer patients?

One of the brutal pandemic in recent decades is the Covid pandemic, which originated in 2019 and took full effect in the subsequent years. Notably, the largest section of the population had to take the Covid vaccine, and it is now reported that this could potentially help several of those who took the shot.A new study from MD Anderson Cancer Center has revealed that COVID-19 mRNA vaccines may unexpectedly help cancer patients live longer. Researchers analyzed data from over 1,000 patients with advanced cancers such as non-small-cell lung cancer and melanoma.Those who received an mRNA COVID-19 vaccine within 100 days of starting immunotherapy showed significantly better survival rates than unvaccinated patients. For example, vaccinated lung cancer patients lived a median of 37.3 months compared to 20.6 months for those who were not vaccinated.Scientists believe the mRNA vaccines may act as a booster for the immune system, improving how the body responds to cancer treatments like checkpoint inhibitors. Lab experiments in mice also supported this finding, showing that combining mRNA vaccines with immunotherapy slowed tumor growth.However, researchers caution that this is an observational study, meaning it only shows a link, not




proof of direct cause. Differences in patient health or care could also influence results. A larger, randomized clinical trial is needed to confirm the benefits.

# Get Ready! AP Bringing AI Syllabus In Education!

The progressive government of Andhra Pradesh is said to introduce the AI technology related studies in the basic curriculum in schools and higher studies institutions across the state. This is in tune with the growing patterns about the spread of AI usage across the globe.Andhra Pradesh has taken a major step in technology education by signing an agreement with NVIDIA to set up India's first Artificial Intelligence University.According to Business Standard, the partnership will train around 10,000 engineering students in AI over the next two years and support nearly 500 startups through NVIDIA's Inception program. The university will focus on AI research, innovation, and developing skilled professionals who can meet the growing demand in the technology sector. Alongside this, the state government has started introducing AI lessons in schools. From the 2024 to 2025 academic year, the AI curriculum has been added to around 100 government secondary schools, including 38 in the Srikakulam and Vizianagaram regions. Classes from seventh to tenth will now have AI learning modules designed to build problem solving and coding skills. Teachers are being trained under the Samagra Shiksha Abhiyan program in partnership with Quest Alliance and Leadership for Equity to ensure smooth implementation.With both an AI University for higher education and an AI curriculum in schools, Andhra Pradesh is aiming to build a complete AI learning ecosystem that nurtures talent from a young age and prepares the state to lead in artificial intelligence innovation across India.






Dolby ATMOS




# గో స్థానం ఖాయం



ప్రస్తుతం టీమిండియా పాయింట్ల పట్టికలో 6 మ్యాచ్‌లకు 6 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. టోర్నమెంట్‌లో తమ చివరి గ్రూప్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్ జట్టుపై గెలిచినా కూడా భారత్ మొత్తం 8 పాయింట్లతోనే ఆగుతుంది. అలా జరిగినా టాప్–3లో ఉన్న ఆస్ట్రేలియా (11), దక్షిణాఫ్రికా (10), ఇంగ్లాండ్ కంటే తక్కువగా ఉంటుంది. కాబట్టి ఆఖరి మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా, భారత్ నాలుగో స్థానంలోనే నిలవడం ఖాయం. ప్రపంచ కప్ నియమావళి ప్రకారం.. సెమీఫైనల్‌లో నాలుగో స్థానంలో నిలిచిన జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానం (నం.1)లో నిలిచిన జట్టుతో తలపడాలి. అయితే ఈ అగ్రస్థానం ఎవరిదనే దానిపై ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ నెలకొంది .ప్రస్తుత పరిస్థితి (ఆస్ట్రేలియా): ప్రస్తుతానికి ఆస్ట్రేలియా 11 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. కాబట్టి నియమం ప్రకారం భారత్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కోవాలి. ఇదిలా ఉండగా.. ఆస్ట్రేలియా తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిస్తే, వారు 12 పాయింట్లతో అగ్రస్థానంలోకి చేరుకుంటారు. అప్పుడు భారత్ సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఎదుర్కొంటుంది. కాబట్టి, సెమీఫైనల్‌లో భారత జట్టు ప్రత్యర్థి ఎవరో తెలుసుకోవాలంటే, ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరగబోయే కీలక మ్యాచ్ ఫలితం కోసం ఎదురు చూడక తప్పదు.మహిళల ప్రపంచ కప్ 2025లో జరగబోయే రెండు సెమీఫైనల్స్‌లో మొదటి దానిని భారత్ ఆడనుంది.అక్టోబర్ 29 (గురువారం)న గౌహతిలోని డాక్టర్ భూపేన్ హజారికా క్రికెట్ స్టేడియంలో ఈ కీలక మ్యాచ్ జరగనుంది.

# ఆసీస్ స్క్వాడ్‌లో కీలక మార్పులు.. భారత్‌కు బిగ్ షాక్!

భారత్‌తో జరగబోయే చివరి వన్డే మ్యాచ్, తదుపరి టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో అనూహ్యంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా యాషెస్ సిరీస్ సన్నాహాల కోసం కొందరు కీలక ఆటగాళ్లకు విశ్రాంతి ఇవ్వడంతో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. ఈ మార్పుల మధ్య స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ తిరిగి జట్టులోకి రావడంతో భారత్‌కు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.ఇంగ్లాండ్‌తో నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ టెస్ట్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు యాజమాన్యం కీలక ఆటగాళ్లను షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లు ఆడాలని సూచించింది. ఈ వ్యూహంలో భాగంగానే మార్నస్ లబుషేన్ చివరి వన్డేకు ముందే జట్టు నుంచి వైదొలిగాడు. జోష్ హేజిల్‌వుడ్ (మొదటి 2 టీ20 మ్యాచ్‌లు), షాన్ అబాట్ (మొదటి 3 టీ20 మ్యాచ్‌లు) కూడా తమ నిర్ణీత మ్యాచ్‌లు ఆడిన తర్వాత టెస్ట్ క్రికెట్ సన్నాహాల కోసం టీ20 జట్టు నుండి విరామం తీసుకుంటారు.మణికట్టు గాయం కారణంగా సెప్టెంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు దూరమైన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ పూర్తిగా కోలుకున్నాడు. భారత్‌తో జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మూడు మ్యాచ్‌లలో అతను జట్టులో భాగం కానున్నాడు. దీంతో పాటు పశ్చిమ ఆస్ట్రేలియాకు చెందిన యువ ఫాస్ట్ బౌలర్ మహ్లీ బియర్డ్‌మ్యాన్‌కు టీ20 జట్టులో చోటు దక్కింది. అది అతని అంతర్జాతీయ అరంగేట్రంగా నిలిచే అవకాశం ఉంది. మాక్స్‌వెల్‌తో పాటు బెన్ ద్వార్షుయిస్, జోష్ ఫిలిప్, మహ్లీ బియర్డ్‌మ్యాన్ టీ20 స్క్వాడ్‌లో చేర్చబడ్డారు.

వన్డే జట్టులో మార్పులు: లబుషేన్ నిష్క్రమణతో, జాక్ ఎడ్వర్డ్స్, మ్యాట్ కుహ్నెమన్‌లను వన్డే జట్టులోకి తీసుకున్నారు. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్ కోసం జోష్ ఇంగ్లిస్ తిరిగి వచ్చే అవకాశం ఉంది.టీ20 జట్టులో మార్పులు: న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో మాక్స్‌వెల్ స్థానంలో ఆడిన జోష్ ఫిలిప్ ఈ టీ20 సిరీస్‌లో కూడా జట్టులో ఉన్నాడు. బెన్ ద్వార్షుయిస్ నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లకు జట్టులో చేరతాడు. పాట్ కమిన్స్ వెన్నునొప్పి, కామెరాన్ గ్రీన్ శస్త్రచికిత్స తర్వాత నెమ్మదిగా కోలుకుంటున్న నేపథ్యంలో షాన్ అబాట్, మైఖేల్ నెసర్, బ్రెండన్ డోగెట్ వంటి ఫాస్ట్ బౌలర్లను ఆస్ట్రేలియా తమ బౌలింగ్‌ను బలోపేతం చేసుకోవడానికి సిద్ధం చేస్తోంది.

భారత్‌తో చివరి వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కాన్లీ, జాక్ ఎడ్వర్డ్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్ (వికెట్ కీపర్), మ్యాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

భారత్‌తో ఆస్ట్రేలియా టీ20I స్క్వాడ్: మిచెల్ మార్ష్ (కెప్టెన్), షాన్ అబాట్ (మొదటి 3 మ్యాచ్‌లు), జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్ (4వ, 5వ మ్యాచ్), నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్ (మొదటి 2 మ్యాచ్‌లు), మహ్లీ బియర్డ్‌మ్యాన్ (3వ నుండి 5వ మ్యాచ్), ట్రావిస్ హెడ్, జోష్ ఫిలిప్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, మ్యాట్ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# మెగా ప్లానింగ్.. డబుల్ కాదు ట్రిపుల్ ఫీస్ట్..!



మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ తర్వాత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేసే కంటెంట్ ఇవ్వాలని విశ్వంభర మొదలు పెట్టారు. ఐతే ఆ సినిమా వి.ఎఫ్.ఎక్స్ వర్క్ వల్ల లేట్ అవుతుందని తెలిసి అనిల్ రావిపూడితో మన శంకర వరప్రసాద్ మొదలు పెట్టారు. మన శంకర వరప్రసాద్ 2026 సంక్రాంతికి రిలీజ్ ఫిక్స్ అయ్యింది. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టగా మెగా ఫ్యాన్స్ కి మాత్రమే కాదు సినీ లవర్స్ కి ఇది సూపర్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ క్యామియో కూడా సినిమాకు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెస్తుంది.ఇక ఈ సినిమాతో పాటు విశ్వంభర సినిమా కూడా నెక్స్ట్ సమ్మర్ కి రిలీజ్ కాబోతుంది. సమ్మర్ లో విశ్వంభర స్పెషల్ ట్రీట్ ఇవ్వాలని చూస్తుంది. చిరంజీవి సరసన త్రిష హీరోయిన్ గా నటించిన విశ్వంభర సినిమా ఆడియన్స్ ని ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళుందని తెలుస్తుంది. ఇక నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవి బాబీ డైరెక్షన్ లో కూడా ఒక సినిమా ఫిక్స్ చేసుకున్నారు. వాల్తేరు వీరయ్య తర్వాత బాబీ, చిరంజీవి కాంబినేషన్ లో వస్తున్న సినిమా ఇది.బాలయ్యతో డాకు మహారాజ్ లాంటి యాక్షన్ సినిమా చేసిన బాబీ ఈసారి మెగాస్టార్ తో కూడా మెగా మాస్ మూవీతో రాబోతున్నారట. ఈ సినిమా అనౌన్స్ మెంట్ పోస్టరే గొడ్డలితో రివీల్ చేసి సర్ ప్రైజ్ చేశారు. సో మెగా మాస్ మూవీగా చిరు, బాబీ సినిమా వస్తుంది. ఐతే ఈ సినిమా కూడా నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ రిలీజ్ ఉంటుందట. 2023 లో వాల్తేరు వీరయ్య, భోళా శంకర్ సినిమాలతో వచ్చిన చిరంజీవి మధ్యలో 2024, 25 రెండేళ్లు గ్యాప్ ఇచ్చారు. అందుకే 2026లో మెగాస్టార్ 3 సినిమాలు రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారట.మన శంకర వర ప్రసాద్, విశ్వంభర ఓకే కానీ బాబీ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ఉంటుందా అంటే త్వరలో సెట్స్ మీదకు వెళ్తున్న ఈ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో 2026 దసరా లేదా డిసెంబర్ రిలీజ్ చేసేలా చూడాలని మెగాస్టార్ చెబుతున్నారట. సో నెక్స్ట్ ఇయర్ మెగా ఫ్యాన్స్ కి డబుల్ ట్రీట్ కాదు ట్రిపుల్ ఫీస్ట్ అది కూడా మూడు కూడా మూడు డిఫరెంట్ సినిమాలుగా రాబోతున్నాయని చెప్పొచ్చు.ఐతే ఈ సినిమాలతో పాటు మెగాస్టార్ చిరంజీవి శ్రీకాంత్ ఓదెల తో ఒక సినిమా లైన్ లో ఉంది. ఆ సినిమాను నాని నిర్మిస్తున్నాడు. నానితో ది ప్యారడైజ్ చేస్తున్న శ్రీకాంత్ ఓదెల చిరంజీవితో సినిమాను నెక్స్ట్ సమ్మర్ మొదలు పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది.


# వంగా స్ట్రాటజీ వేరు.. ఇదొక పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్!



టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు తీసిన సినిమాలు తక్కువే అయినా.. కౌంట్ తో సంబంధం లేకుండా ఫేమ్ సంపాదించుకున్నారు. సందీప్ రెడ్డి వంగా అంటే ఓ స్పెషల్ మార్క్ ను క్రియేట్ చేసుకున్నారు. మూడు సినిమాలతోనే విశేషమైన ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు.అర్జున్ రెడ్డితో డైరెక్టర్ గా మారిన ఆయన.. ఆ తర్వాత కబీర్ సింగ్, యానిమల్ చిత్రాలు తెరకెక్కించారు. ఆ మూడింటితోనో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. యానిమల్ సీక్వెల్ ను ఇప్పటికే లైన్ లో పెట్టిన సందీప్.. ఇప్పుడు రెబల్ స్టార్ ప్రభాస్ తో స్పిరిట్ మూవీని రూపొందించనున్నారు. మాస్ పోలీస్ డ్రామాగా తెరకెక్కించనున్నారు.అయితే ఆ సినిమా కూడా ఓ రేంజ్ లో ఉంటుందని ఇప్పటికే అంతా ఫిక్స్ అయిపోయారు. ముఖ్యంగా సందీప్ మార్క్.. ఊహించని విధంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిజానికి ఆయన మేకింగ్ అండ్ టేకింగ్ స్టైలే వేరు. మిగతా డైరెక్టర్స్ కు చాలా భిన్నంగా ఉంటారు. తనదైన శైలిలో సినిమాలు తీశారు.. తీయనున్నారు కూడా..ఎన్ని విమర్శలు వచ్చినా కొన్నిసార్లు పట్టించుకోరు.. మరికొన్నిసార్లు గట్టి కౌంటర్లు ఇస్తారు. ఏదేమైనా అన్ని విషయాల్లోనూ భిన్నంగా ఉంటారు. సినిమా ప్రమోషన్స్ లో కూడా అంతే. ఈ సారి మళ్లీ అదే ప్రూవ్ చేశారు. నిజానికి నిన్న ప్రభాస్ బర్త్ డే కాగా.. స్పిరిట్ నుంచి అప్డేట్ ఇస్తారని అంతా ఫిక్స్ అయ్యారు. ఈవెనింగ్ కల్లా రివీల్ చేస్తారనుకున్నారు.సాధారణంగా ఏ మేకర్స్ అయినా అదే చేస్తారు. ముందే మంచి టైమ్ చూసుకుని రిలీజ్ చేసుకుంటారు. కానీ సందీప్ మాత్రం రాత్రి 11 గంటలకు సౌండ్ స్టోరీని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఆ టైమ్ కు విడుదల చేస్తారని అసలు ఎవరూ ఎక్స్పెక్ట్ చేసి ఉండరు. అయితే ఎవరూ అంచనా వేయని విధంగా ఉండటం ఆయన ప్రత్యేకత అని తెలిసిందే.తద్వారా తన లెక్కే వేరు అని మరోసారి ప్రూవ్ చేసుకున్నారు సందీప్ వంగా. అయితే లేట్ నైట్ విడుదల చేసినా.. సోషల్ మీడియాలో రీచ్ అవ్వలేదనుకుంటే పొరపాటే. నిమిషాల్లోనేట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆ టైమ్ లో చూసిన సినీ ప్రియులు, ఫ్యాన్స్ ఓ రేంజ్ లో వైరల్ చేశారు. పొద్దున్నే లేచి చూసేసరికి సోషల్ మీడియాలో హ్యాష్ ట్యాగ్స్ ఫుల్ గా కనిపించాయి. దీంతో ఏ టైమ్ కు విడుదల చేస్తే ఏముంది.. కంటెంట్ ఉందా లేదా అనేది ముఖ్యం కదా.. ఇదే సందీప్ స్ట్రాటజీగా అనిపిస్తోంది.

# జీవితంలో ముందుకెళ్లాలంటే అది కూడా ముఖ్యమే!

చాలా మంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలో ఉండే మానసిక ఒత్తిళ్ల గురించి అప్పుడప్పుడు పలు ఇంటర్వ్యూలలో బయటపెడుతూ ఉంటారు. అలా తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా రాణిస్తున్న సారా అలీ ఖాన్ కూడా మానసిక శ్రేయస్సు గురించి తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో ఉండే ఒత్తిళ్ళ మధ్య మనసుని జాగ్రత్తగా చూసుకోవడం,శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం అని నేను గ్రహించారు.. ఇప్పటి జనరేషన్ వారి మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడం చాలా సంతోషకరం. కానీ వాళ్ళు ట్రీట్మెంట్ తీసుకోవడానికి మాత్రం సంకోచిస్తున్నారు.. ఈ అంతరాన్ని తగ్గించడం కోసం మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లుగానే మానసిక శ్రేయస్సు గురించి కూడా మాట్లాడుకోవాలి.మానసిక శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఉదాహరణకు విద్య



ద్వారా అవగాహన కలిగించే నాయకత్వాన్ని వహించడం చాలా ముఖ్యం. ప్రజా ప్రతినిధులు,కార్యాలయాలు, కుటుంబాలు ఇలాంటి మానసిక చికిత్స గురించి బహిరంగంగా మాట్లాడినప్పుడు వారిలో ఉన్న భయం తొలగించడానికి సహాయపడుతుంది. అయితే సహాయం కోరడం అనేది బలానికి సంకేతమే కానీ బలహీనత కాదు అని తెలుసుకోవాలి. మనం దానిని ఎంతగా బలపరుస్తామో మానసిక ఆరోగ్యానికి అంత దగ్గర అవుతాం.. ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్ బీయింగ్ సర్వే ప్రకారం..55 శాతం మంది ఇండియన్స్ ఇప్పటికీ ట్రీట్మెంట్ అనేది కేవలం బలహీనుల కోసమే అని అనుకుంటున్నారు. ఇక నేను నా వేగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాను.నాకు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్న క్షణం నుండి నేను వేగాన్ని తగ్గించుకోవాలని, నన్ను నేను చూసుకోవాలని, నా శరీరం పట్ల శ్రద్ధను కలిగి ఉండాలని భావించాను. నిజాయితీగా చెప్పాలంటే.. శరీరాన్ని ఎంత శ్రద్ధగా అయితే చూసుకుంటామో మనసుని కూడా అంతే శ్రద్ధగా చూసుకోవాలి. ఇక దీని గురించి ఎంత ఎక్కువగా మాట్లాడితే అంత ఎక్కువ తెలుసుకుంటాం.. మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా చూసుకోవడం కంటే శ్రేయస్సు మరొకటి లేదు అని నేను భావిస్తాను.ఇక గతంలో నేను నా చుట్టూ జరుగుతున్న ప్రతి ఒక్క విషయంలో అయోమయపడేదాన్ని. ఆ సమయంలో ఎక్కువగా అమ్మతో గడిపే దాన్ని. అలాంటి చిన్న చిన్న విషయాలే నా లైఫ్ ని నేను తిరిగి పొందేలా చేశాయి. అందుకే జీవితంలో ముందుకు వెళ్లాలి అంటే శారీరక చికిత్సతో పాటు మానసిక చికిత్స కూడా ముఖ్యమే అని నేను భావిస్తాను " అంటూ సారా అలీ ఖాన్ మానసిక ఆరోగ్యం గురించి తాజా ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.సారా అలీ ఖాన్ సినిమాల విషయం చూసుకుంటే.. ఈ హీరోయిన్ 2018లో దివంగత నటుడు అయినటువంటి సుశాంత్ సింగ్ రాజ్ పుత్ నటించిన కేదారనాథ్ మూవీతో బాలీవుడ్లోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత సింబా, అత్రంగి రే, కూలి నెంబర్ 1, జర హట్ కే జరా బచ్కే వంటి సినిమాల్లో నటించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM